RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

www.aksharavedam.com

ప్రతి అక్షరం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా, లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 263 పేజీలు - 08 వెల - 02/- బుధవారం 13 ఆగస్టు 2025



## తెలంగాణకు భారీ వర్ష సూచనతో

# అప్రమత్తం



అక్షరవేదం/హైదరాబాద్,ఆగస్ట్ 12: తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## బీహార్ ఓటర్ల జాబితా

# సవరణ

**విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు**

**వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం**

**ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం**



అక్షరవేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 12 : బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమం లోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన మిగతా2లో...

## మూడు రాష్ట్రాల్లో సెమీ కండక్టర్

# ప్రాజెక్టుల ఏర్పాటు

**ఎపి,ఒడిషా, పంజాబ్‌లో ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం**

**రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం**



అక్షరవేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 12 : ఎపిలో సెమీ కండక్టర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది.దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు- చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ. 4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు- చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ. 5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మిగతా2లో...



# ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు : రాహుల్‌గాంధీ

అక్షరవేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 12 :కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు మిగతా2లో...

## నిరాధార ఆరోపణలతో

# ప్రతిష్టకు భంగం

**బండి సంజయ్‌కు కెటిఆర్ లీగల్ నోటీస్ జారీ**



అక్షరవేదం/హైదరాబాద్,ఆగస్ట్ 12: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ మిగతా2లో...



# పులివెందులలో ముగిసిన పోలింగ్

**ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా పోలీసుల చర్యలు**

అక్షరవేదం/పులివెందుల, ఆగస్టు 12 : వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్లలో ఉన్నవారిని ఓటు- హక్కు మిగతా2లో...

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్

# కేసుల పరిష్కారం

**ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు**

**ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్**




అక్షరవేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 12 : నెలాఖరు లోపు స్వాతంత్ర్య సమరయోధుల పింఛను కేసులను పరిష్కరిం చాలని అధికారులను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబం ధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన.. దీనిపై తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా మిగతా2లో...

## గోషామహల్ స్టేడియంలో

# ఉస్మానియా ఆస్పత్రి

**• ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్ • ప్రభుత్వానికి కోర్టు నోటీసులు**




అక్షరవేదం/హైదరాబాద్,ఆగస్ట్ 12: గోషా మహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయిం చారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌం టర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషా మహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మిగతా2లో...




## బంగాళాఖాతంలో

# ఉపరితల ఆవర్తనం

- తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

## శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు


# గేట్లు ఎత్తివేత



అక్షరవేదం/నాగర్‌కర్నూల్,ఆగస్టు 12 : శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద కొనసాగు తుంది. దీంతో సోమవారం నాలుగు గేట్లు పది అడుగుల మేర ఎత్తి నాగార్జున సాగర్ వైపుకు ఒక లక్ష 8 వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి అనంతరం 65 వేల క్యూసెక్కుల నీటిని మిగతా2లో...

# ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి

## లంచం తీసుకుంటుండగా పట్టివేత



అక్షరవేదం/వికారాబాద్,ఆగస్ట్ 12: తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ గుబులు పుట్టిస్తోంది. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. తాజాగా మిగతా2లో...

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు : రాహుల్‌గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు. దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు.

## పులివెందులలో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకునేందుకు అధికారులు అనుమతించారు. రెండు చోట్లా 11 మంది చొప్పున అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు తెదేపా, వైకాపా మధ్యే జరిగింది. పులివెందులలో తెదేపా అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి.. ఒంటిమిట్టలో ముద్దు కృష్ణారెడ్డి (తెదేపా), ఇరగం రెడ్డి (వైకాపా) తలపడ్డారు. పులివెందులలో 15, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నిర్వహించారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇదిలావుంటే పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పులివెందులలో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని చెప్పారు. వైకాపా పాలనలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవన్నారు. పులివెందుల,ఒంటిమిట్టలో11 నామినేషన్‌లువచ్చాయని, వైకాపాకి 11 లక్కీ నంబర్ అని వ్యాఖ్యానించారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

- తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

**అక్షరవేదం/విశాఖపట్టణం,ఆగస్టు 12 :** మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. బుధవారం నాటికి ఇది అల్ప పీడనంగా బలపడే అవకాశం ఉంది. ఆరు రోజులపాటు- ఏపీకి విస్తారంగా వానలు కురిసే అవకాశం ఉంది.. నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. రేపు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి.. ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లా రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు తీరం వెంబడి 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయి.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ వెల్లడించింది.మరోవైపు అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో గత 5-6 రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీగా వానలతో దాదాపుగా అన్ని జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వరదలకు చెరువులు, జలాశయాలు నిండిపోయాయి. మరోవైపు రహదారులపై వరద చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. భారీ వర్షాలకు హైదరాబాద్ నగర వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. ప్రయాణికులు గంటల పాటు- ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నారు. హైదరాబాద్‌లో భారీ వర్షం పడనుందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్ష సూచన నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. నగర వాసులకు ఓ సూచన చేశారు. అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. మధ్యాహ్నం 3 గంటల్లోగా ఇళ్లకు చేరుకునేలా ఎలాన్ చూసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి సాయంత్రం షిఫ్ట్ ఉన్నవారు ఇంటి నుంచే పని చేసేలా ఎలాన్ చేసుకోవాలని ఓ ప్రకటన రిలీజ్ చేశారు.

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్ర మంత్రికి అధికారులు తెలిపారు. 600కుపైగా ప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు. వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరిం చాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నా యని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

## శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

వదులుతుండగా మొత్తం 1 లక్ష 78 వేల క్యూసెక్కులు నాగార్జున సాగర్‌కు వదులుతున్నారు. ఎగువ జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 99 వేల క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 52 వేల క్యూసెక్కులు, హంద్రీ నది ద్వారా 5 వేల 640 క్యూసెక్కుల చొప్పున శ్రీశైలం జలాశయానికి వరద వచ్చి చేరుతుంది. జూరాల ప్రాజెక్టుకు ఎగువ నారాయణ పూర్ నుంచి 1 లక్ష 5 వేల క్యూసెక్కులు చేరుతుండగా జూరాల పది గేట్లను ఎత్తి శ్రీశైలం వైపుకు 68 వేల క్యూసెక్కులను వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 36 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. తుంగభద్ర నుంచి సుంకేసుల బ్యారేజికి 60 వేల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 13 గేట్లను ఒక మీటర్ చొప్పున ఎత్తి శ్రీశైలం వైపుకు వదులుతున్నారు. వరద మరో వారం రోజుల పాటు ఇదే మోతాదులో వచ్చే అవకాశాలు ఉన్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.

## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

(మొదటి పేజీ తరువాయి)

పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు- సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీహార్ ఓటర్ల జాబితా సవరణ

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి పక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు- ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ పక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు- పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి పక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు-, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు- ప్రకటించడం వంటి తప్పదాలని సరిదిద్ద వచ్చన్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ పక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

# మూడు రాష్ట్రాల్లో సెమీ కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి టెలికాం, ఆటోమోటివ్; డేటా సెంటర్లు, కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది. ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందన్నారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ దక్షిణ కొరియాకు చెందిన కంపెనీతో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్ ఫోన్లు, సెట్ టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని.. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని లోకేశ్ పేర్కొన్నారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

## గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

(మొదటి పేజీ తరువాయి)

రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు- చేసినట్లు- అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## చెరువులో మునిగి కవల సోదరుల మృతి

**అక్షరవేదం/కామారెడ్డి,ఆగస్ట్12:** స్నానం కోసం చెరువుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు గల్లంతైన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకొంది. ఎస్ఐ రంజిత్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తిమ్మకుపల్లికి చెందిన కవల సోదరులు రామ్, లక్ష్మణ్(13)లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చి సమీపంలోని చెరువుకు స్నానానికి వెళ్లారు. చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక ఇద్దరూ మునిగిపోయి గల్లంతయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా గజ ఈతగాళ్ల సహాయంతో వెతికించడంతో మంగళవారం ఉదయం ఇద్దరు అన్నదమ్ముల మృతదేహాలు బయటపడ్డాయి. కవల సోదరుల మృతితో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకొన్నాయి.

## ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి

(మొదటి పేజీ తరువాయి)

వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులకు ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు . నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి మహిళా ఉద్యోగి సుజాత 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది . కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ప్రభుత్వం ఫ్రీహ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ ఫ్రీ నంబర్ కు, వాట్సాప్ నంబర్ ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు.

## సింగూర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న భారీ వరద

**అక్షరవేదం/పుల్కల్: ఆగస్ట్12:** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టుకు వరద వచ్చి చేరుతోంది. మంగళవారం సాయంత్రం వరకు ఇన్ఫ్లో 5170 క్యూసెక్కులు వచ్చి చేరగా, సాయంత్రానికి వరద భారీగా కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తి సామర్థం 29.917 టీఎంసీలు ఉండగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 21.997 టీఎం సీల నీరు నిల్వ ఉంది. అందులో సింగూరు ఎడమ కాల్వ ద్వారా 60 క్యూసెక్కులు, తాలెల్మ ఎత్తిపోతల పథకానికి 33 క్యూసెక్కులు, హెచ్ఎండబ్ల్యూఎస్కు 80 క్యూసె క్కులు, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు, 390 క్యూసె క్కులు ఆవిరైపోతున్నదని పాజెక్టు డిఈ నాగరాజు తెలిపారు. దిగువకు వెళ్తున్న వరద 633 ఉంటుందని దిగువ ప్రాంతాన మత్స్యకారులు గాని పశు కాపరులు కానీ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# మత్తుకు బానిస కావద్దు.. వ్యసనాలకు దూరంగా ఉండండి

## - డ్రగ్స్ రహిత సమాజానికి విద్యార్థులు తోడ్పడాలి: ఎస్ఐ సంధ్య







**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 12:** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యర్యంలో రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మత్తు వదులు వ్యసనాలకు లోను కాకు అనే నినాదంతో సోదర బంధం రాఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఎస్.ఐ జి. సంధ్య, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి. స్వర్ణలత, జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. నేటి యువత తమ వంతు బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజం కొరకు కృషి చేయాలని సూచించారు. మహిళల హక్కులు, అంగన్వాడీల సేవలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, సఖి సేవలు, టోల్ ఫ్రీ నెంబర్స్, ఉన్నత విద్యా, లింగ వివక్షత, ఫోక్సోచట్టం, బాల సదనం సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. మోహన్, అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది, డిఅడిక్షన్ సిబ్బంది, ఐసిపిఎస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యాంటీ నార్కోటిక్స్ శిక్షణకు మేజిక్ రాజా



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 12:** తెలంగాణ రాష్ట్ర మాదక ద్రవ్యాల నిరోధక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో మంగళవారం నిర్వహించిన శిక్షకులకు శిక్షణ కార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన మోటివేషనల్ స్పీకర్ మేజిక్ రాజా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (ఈగిల్) డైరెక్టర్ జనరల్ సందీప్ శాండిల్యా, అదనపు డీసీపీ కృష్ణ మూర్తి, డీఎస్పీ సంతోష్ కుమార్, శ్రీనివాస్, ఇంపాక్ట్ మాస్టర్ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు తదితరులు సహజ, కృత్రిమ మాదక ద్రవ్యాలలో రకాలు, వాటిని వినియోగించే విధానం, టీనేజ్ యువత మాదక ద్రవ్యాలకు ఎలా బానిసలవుతారు? ఫెడ్లర్లుగా ఎలా మారుతారు? మాదక ద్రవ్యాల వ్యసనపరులను ఎలా గుర్తించాలి? అనే అంశాల పట్ల శిక్షణనిచ్చారని రాజా తెలిపారు. ఈ శిక్షణ పొందిన వారు.. వారి ప్రాంత విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా అవగాహన కలిగించాలని సూచించారన్నారు.

# నగరంలో ప్లాస్టిక్ వాడకంపై బల్దియా కొరడా.!

**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 12:** నిషేధిత ప్లాస్టిక్ సంచులను వినియోగిస్తున్న దుకాణదారులకు రామగుండం నగర పాలక సంస్థ జరిమానా విధించింది. మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ అధికారులు మేడిపల్లి సెంటర్ లో నిర్వహించిన తనిఖీలలో ఒక చికెన్ సెంటర్ తో పాటు ప్రక్కనే ఉన్న మరో బేకరీ లో నిషేధిత ప్లాస్టిక్ సంచులను వినియోగిస్తున్నట్టుగా గుర్తించి నిర్వాహకులకు వెయ్యి రూపాయలు చోప్పున జరిమానా విధించారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులను వినియోగించడం పునరావృత్తమయితే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో రామగుండం నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, జూనియర్ అసిస్టెంట్ శంకర్ స్వామి, వార్డు అధికారులు శ్యామ్ , అభినవ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, సానిటరీ జవాన్ సూర్య తదితరులు పాల్గోన్నారు.



# గురుకులల విద్య సంస్థలలో పాత టెండర్ విధానమే కొనసాగించాలి

## ● స్వేరోస్ జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు బండారి సునంద్



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/12:** గద్వాల్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, నాన్వెజ్, క్యాటరింగ్కు సంబంధించి పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలని స్వేరోస్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు బండారీ సునంద్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త టెండర్ విధానం అమలులోకి తెస్తే ఈ నెల 13వ తేదీ నుంచి అన్ని గురుకులాలకు నిత్యావసర సరుకులను నిలిపి వేస్తామని హెచ్చరించారు. నిత్యావసర సరుకులకు సంబంధించి పాత టెండర్ విధానాన్ని మార్చారని, దీనివల్ల పాత టెండర్ దారులకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. నాలుగు నెలల నుంచి బిల్లులు చెల్లించడం లేదని తెలిపారు. కొత్త టెండర్ విధానంలో నిబంధనలు మారిస్తే వాటిని అమలు చేసే ఆర్థిక స్థోమత తమకు లేనందున, ఆ విధానాన్ని సడలించాలని కోరారు. కొత్త టెండర్లలో అధిక ఈఎండీలు పెట్టారని తెలిపారు. మెనూ ప్రకారం కూరగాయలు కావాలంటే మార్కెట్ ప్రకారం ధరలు చెల్లించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలకు నోటికాడి కూడిని దక్కనివ్వకుండా చేస్తుంది.గురుకుల విద్యా సంస్థలలో పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలని బండారీ సునంద్ హెచ్చరించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త టెండర్ విధానంలో 3 కోట్ల టర్న్ అవర్ చూపించాలనే నిబంధన చిరు కాంట్రాక్టర్లు కడుపు కొడుతున్నారని ధ్వజమెత్తారు, మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకోవడం వల్ల,చాలామంది చిరు కాంట్రాక్టర్లు ఉపాధి కోల్పోతుందని తెలియజేశారు,గురుకులలో కూరగాయలు,పండ్లు, కోడిగుడ్లు,మటన్, ఫుడ్ సరఫరా చేయుటకు పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్వేరోస్ నెట్వర్క్ ద్వారా నిరసన కార్యక్రమాలు చేపడుతామని తెలియజేశారు.

# సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/12:** జోగులాంబ గద్వాల జిల్లా 3 వ మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాన్ని విడుదల చేసిన సిపిఐ నాయకులు.మల్దకల్ మండల కేంద్రం మల్దకల్ మండల కేంద్రంలో బస్టాండు ఆవరణలో ఈనెల ఆగస్టు 14వ తేదీ గురువారం రోజున జరగబోయే భారత కమ్యూనిస్టు పార్టీ సి పి ఎం మూడవ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మల్దకల్ మండల కార్యదర్శి గుంటన్నగారి రంగన్న తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు వెలకట్టలేని సేవలు చేస్తూ త్యాగాలు చేస్తూ శాస్త్రీయబద్ధమైన ఆలోచనలతోటి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడుతూ నేటికీ 100 సంవత్సరాలు గడుస్తున్న చరిత్ర సిపిఐ ఎర్రజెండాది. కాబట్టి ఈ చరిత్రను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎర్రజెండాను హక్కున చేర్చుకుని ఇంకా ముందు ముందు భావితరాల కోసం భవిష్యత్తు తరాల కోసం ఇంకా ఎంతో శాస్త్రీయబద్ధమైన ఆలోచనలు కలిగిన సేవలు చేయాలని కోరుకుంటూ అలాగే పెద్ద ఎత్తున ప్రజలు కూడా మన సి పి ఎం పార్టీని పెద్ద ఎత్తున ఎర్రజెండాను భుజాన ఎత్తుకుని ఆదరించాలని మల్దకల్ మండల కార్యదర్శి జీ రంగన్న ఎల్కూర్ మల్దకల్ మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సి పి ఎం మల్దకల్ మండల కార్యదర్శి జి రంగన్న ఎల్కూర్. బంగి రామన్న. పోతినేని సవారి. జూలకంటి వెంకటేష్. హమాలీ కార్మికులు తిమ్మప్ప. బజారన్న. జమ్మన్న. రత్నం. రాజు. బెక్కు భీమన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# సింగరేణిలో లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత కేఎల్. మహేంద్ర

## ● బొగ్గుగనులపై మహేంద్రకు ఘనంగా నివాళులర్పించిన కార్మికులు



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 12:** రామగుండం ఏరియా జీడీకే 11 ఇంక్లైన్ లో మంగళవారం కే.ఎల్. మహేంద్ర 18వ వర్ధంతిని అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గొడిశల నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏఐటియుసి సీనియర్ నాయకులు యాకయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ యాస శ్రీనివాస్ పాల్గొని కేఎల్ మహేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమ్మెల వలన సింగరేణి నష్టాలు వస్తాయని, సమ్మె చేస్తే బొగ్గు గనులు మూసి వేస్తామని అన్నారని, ఆ సమయంలో కేఎల్ మహేంద్ర సంస్థ కు లాభాలు వస్తే లాభాలలో 10శాతం వాటా కార్మికులకు ఇస్తామని ఒప్పందం చేసుకొని దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లో లేని లాభాల వాటా హక్కు సాధించిన మహానీయుడు అని కొనియాడారు. ఆయన చివరి వరకు కార్మికుల పక్షాన పోరాడి 2007 ఆగస్టు 12న తుది శ్వాస విడిచారని అన్నారు. నేడు సింగరేణిలో పని చేస్తున్న కార్మికులు అనుభవిస్తున్న లాభాల వాటా కేల్ మహేంద్ర కృషి ఫలితమే అని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ కమిటీ నాయకులు చెప్యాల భాస్కర్, పొన్నం రంజిత్, గడ్డం బాలకృష్ణ, కత్తుల మల్లేష్, కళ్యాణ, రియాజ్, సాయి కృష్ణారెడ్డి, పెరుగు రాజేష్, మందల కిరణ్, సురేష్, వెంకటేష్, క్రాంతి, రఘు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గోన్నారు

# శ్రీ చైతన్య, న్యూ గీతాంజలి ప్రైవేట్ హైస్కూల అనుమతులను రద్దు చేయాలి



**అక్షర మేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/12:** ఐజ మండల ఎం ఇ ఒ కి ఫిర్యాదు.బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అలంపూర్ నియోజకవర్గ ఐజ మున్సిపాలిటీ లో ఎం ఇ ఒ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ న్యూ గీతాంజలి మరియు శ్రీ చైతన్య ప్రైవేట్ హై స్కూల్సకు సంబంధించి ఒక చోట అనుమతి తీసుకొని ఇంకోచోట స్కూల్స్ ను నిర్మించి నిర్వహిస్తున్నారు రెండు స్కూల కు సంబంధించి విద్యా చట్టంకు విరుద్ధంగా భూమి పరిమిషన్, బిల్డింగ్ పర్మిషన్ వేర్వేరుగా అనుమతి పొంది అధికారులను తప్పుదోవ పట్టించి చాలా కాలం నుండి స్కూల్స్ నిర్వహిస్తున్నారు కావున ఈ రెండు స్కూల్స్ ను భూ సంబంధిత అనుమతి ఉల్లంఘన పై విచారణ చేపట్టి తక్షణమే స్కూల్ గుర్తింపులను రద్దు చేయాలి ఈ విషయంపై దర్యాప్తు చేయించి వాస్తవాలు రికార్డులలో నిర్ధారించాలి భూమి బిల్డింగు పర్మిట్ వివరాలను పోల్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తక్షణమే పై రెండు స్కూల్స్ యొక్క అనుమతులు రద్దుచేసి యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఈ రెండు స్కూల్లకు సంబంధించిన ఫైర్ సేఫ్టీ గాని ప్లేగ్రౌండ్ గానీ లేవు అయినా విద్య చట్టంకు విరుద్ధంగా ఈ స్కూల్స్ ను నిర్వహిస్తున్నారు తక్షణమే వీటి అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి టౌన్ మాజీ ప్రెసిడెంట్ కురువ వీరేష్,రాజు తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల వైద్యంపై యాజమాన్యం దృష్టి సారించాలి: టిఎన్టియుసి

## ● ఏరియా ఆసుపత్రిలో మందుల కొరత నివారించాలి
## ● సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి
## ● లాభాల వాటా వెంటనే ప్రకటించాలని టి.ఎన్.టి.యు.సి నాయకులు
## నిమ్మకాయల ఏడుకొండలు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 12:** గోదావరిఖని టి ఎన్ టి యు సి, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో యూనియన్ జనరల్ సెక్రటరీ టి మణిరాం సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, మందుల కొరత తీవ్రంగా ఉందని వెంటనే కార్మికుల ఆరోగ్యం పట్ల చర్యలు తీసుకోవాలని ఆర్ జి వన్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా కార్పొరేట్ ఆసుపత్రిలో రిఫరల్ చికిత్సకు సుమారు 400 కోట్ల రూపాయల ఖర్చు చేసినట్లు యాజమాన్యం పేర్కొంటుందని, సింగరేణియే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టి కార్మికులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని కోరారు. ఆసుపత్రిలో వైద్యుల కొరత వల్ల గుండె చికిత్స వైద్యులు అందుబాటులో లేక రిఫరల్ పంపిస్తే కరీంనగర్, హైదరాబాద్ కి పేషంట్ చేరే వరకే మార్గమధ్యంలో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి ఆసుపత్రిలో వెంటనే గుండె సంబంధిత వైద్యుడు, న్యూరో సర్జన్, ఆర్థో వైద్యులను వెంటనే అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి వచ్చే కార్మికులు, కుటుంబాలు, పేషెంట్లకు మందుల కొరత తీవ్రంగా ఉందని వెంటనే మందుల కొరత నివారించాలని డిమాండ్ చేశారు. అలాగే 126 సంవత్సరాల సింగరేణి చరిత్రలో 1998-99 లో తెలుగుదేశం పార్టీ టి.ఎన్టీయూసీ ఆధ్వర్యంలో 10 శాతం లాభాల వాటా ప్రకటించడం జరిగిందని, అప్పటినుండి ఇప్పటివరకు 32 శాతం మాత్రమే యాజమాన్యం లాభాల వాటా కార్మికులకు అందజేస్తుందని, ఈ వార్షిక సంవత్సరంలో 40శాతం లాభాల వాటా ఇవ్వాలని టిఎన్టియుసి పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. యూనియన్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ముదిగంటి దామోదర్ రెడ్డి, నాయకులు పెగడపల్లి రాజనర్సు, కొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కామిక్ కాన్ ఇండియా 2025-26కు సిద్ధమైన హైదరాబాద్

## ● ప్రపంచం నలుమూలల నుంచి హాజరు కానున్న అతిథులు





**హైదరాబాద్, ఆగస్టు 12 (అక్షర వేదం) :** భారత దేశపు అతిపెద్ద పాప్ కల్చర్ వేడుక అయిన కామిక్ కాన్ ఇండియా తన 13వ ఎడిషన్, 2025-26 సీజన్ను ప్రారంభించడానికి సిద్ధమైనట్లు కామిక్ కాన్ ఇండియా సీఈవో షెఫాలీ జాన్సన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నోడ్ విన్ గేమింగ్ కో-ఫౌండర్, ఎండీ అక్షత్ రాతీ తో కలసి వారు మాట్లాడుతూ ఈ సీజన్ అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2 వరకు హైదరాబాద్లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరగనుందని తెలిపారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పాప్ కల్చర్ హబ్లలో ఒకటైన హైదరాబాద్ నగరం ఈ సీజన్కు ఆతిథ్యం ఇవ్వనుందని తెలిపారు. ఇందులో కామిక్స్, కాస్ప్లే, గేమింగ్, సినిమాలు, టీవీ షోలు, యానిమే, ఇతర పాప్ కల్చర్ అంశాలను ఒకేచోట చేర్చి అభిమానులను అలరిస్తారని తెలిపారు. నగరంలో 2024లో జరిగిన కామిక్ కాన్కు 40 వేల మందికి పైగా అభిమానులు హాజరయ్యారని గుర్తు చేశారు. ఈ ఈవెంట్ టికెట్లు అందుబాటులో ఉంచామని, మరిన్ని వివరాల కోసం కామిక్ కాన్ ఇండియా అధికారిక వెబ్సైట్ www.comicconindia.comని సందర్శించాలన్నారు.

అక్షర వేదం
ప్రతి అక్షరం ప్రజల పక్షం తెలుగు దిన పత్రిక
బుధవారం 13 ఆగస్టు 2025

# ఖనిలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● విద్యార్థులకు అండగా ఏఐఎస్ఎఫ్ జెండా: జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం




**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 12:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రామగుండం పారిశ్రామిక ప్రాంత గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్యఅతిథిగా హాజరై శ్వేత అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని అన్నారు. 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదని, కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్ మ, కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ప్రీతం అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులకు అండగా అఖిల భారత విద్యార్థి సమైక్య పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి నితిలేష్, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, గొడిసెల ప్రణీత్, తడిగొప్పుల సాయి అనుప్, కట్ల అభినయ్ , రౌతు విదిష తదితరులు పాల్గొన్నారు.

# ఖని ఆర్టీసీకి రికార్డు స్థాయి ఆదాయం

● ఆర్టీసీ ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేసిన డిపో మేనేజర్



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 12:** గోదావరిఖని ఆర్టీసి డిపో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చరిత్రలోనే రికార్డ్ స్థాయి ఆదాయాన్ని పొందింది. ఈనెల 9న రాఖీ పౌర్ణమి సందర్భంగా గోదావరిఖని ఆర్టీసీ ద్వారా ప్రయాణికులు, మహిళా మణులు పెద్ద ఎత్తున ప్రయాణించడంతో ఆగస్టు 9న డిపోకు రికార్డు స్థాయిలో 63లక్షల 25వేల ఆదాయం లభించిందని డిపో మేనేజర్ నాగభూషణం వెల్లడించారు. రాష్ట్రంలోని మొత్తం 97డిపో లలో గోదావరిఖని డిపో మొదటి స్థానంలో నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. అందుకు సహకరించిన ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బందిని అభినందించారు. ఈ మేరకు మంగళవారం ఆర్టీసీ ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేశారు. ఇదే ఒరవడి మున్ముందు సమిష్టిగా ఐక్యత కనబరచాలని ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్, సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పైసలు ఇస్తే ఏ సర్టిఫికెట్ ఐనా క్షణాల్లో...



**అక్షర వేదం/కోటపల్లి ఆగస్టు 11:** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న సీనియర్ పంచాయతీ కార్యదర్శి అవినీతి కి కేరాఫ్ అడ్రస్ గా మరాడు. పైసలు ఇస్తే ఏ సర్టిఫికెట్ ఐనా క్షణాల్లో ఇస్తూ ఇటు పైస్థాయి అధికారులను, చెల్లని సర్టిఫికెట్స్ ఇచ్చి వేల రూపాయలు వసూల్ చేస్తూ అటు బాధితులకు మోసం చేస్తున్నాడు. గతంలో పని చేసిన గ్రామ పంచాయతీ ల స్టాంప్స్ నేటికి తనవద్ద ఉంచుకున్న. ప్రైవేట్ వ్యక్తుల చేత ఈ పంచాయతీ కార్యదర్శి పైసలు ఇస్తే ఆన్లైన్ తో సంబంధం లేకుండా క్షణాల్లో సర్టిఫికెట్ లు జారీ చేస్తున్నాడు. ఇతను పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ లో పోడు భూమి పట్టాలను అప్పటి ప్రభుత్వం పంపిణీ చేయగా ఆ పట్టాల పేరిట నిరుపేద గిరిజనుల నుండి లక్షల రూపాయలు వసూల్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల అధికారులు సీరియస్ గా తీసుకున్న పంచాయతీ కార్యదర్శిల ఫేక్ అటెండెన్స్ లో అతను ఉన్నప్పటికీని అతన్ని అధికారులు కాపాడారు అంటే అతనికి అధికారులతో ఎంతటి సన్నిహిత సంబంధాలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. రెండు గ్రామ పంచాయతీ లలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ఇతను ఒకటే ఫోటో ను రెండు గ్రామ పంచాయతీ లలో ఎలా అప్లోడ్ చేస్తాడో అధికారులె చెప్పాలి. గ్రామ పంచాయతీ కి వెళ్ళకపోయినా సక్రమంగా హాజరు ఉందని అధికారులు ఎలా పేర్కొంటున్నారో వారికే తెలియాలి. ఈ విషయమై సంబందిత అధికారులతో కుమ్మక్కై తెలిసిన తెలియనట్టు ఉండడం విమర్శలకు తావిస్తోంది. ఇలాంటి పంచాయతీ కార్యదర్శి పై తక్షణమే విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం నుంచి డిమాండ్ చేస్తున్నాము. ఈ విషయమై ఆధారాలతో రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ గారితో పాటు జిల్లా పంచాయతీ అధికారి ని కలసి పిర్యాదు చేయనున్నాను. తనుగుల రవికుమార్ BC సంఘం రాష్ట్ర కార్యదర్శి

# అధికారులకు వెంటనే పి.ఆర్.సి చెల్లించాలి

● సింగరేణి యాజమాన్య వైఖరిపై నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఆర్జీ1అధికారులు




**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 12:** అధికారుల వేతన పిఆర్పి చెల్లింపులలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ సింగరేణి అధికారుల సంఘం అన్ని ఏరియాలలో నిరసనలకు పిలుపునిచ్చింది. మంగళవారం రామగుండం1 జిఎం కార్యాలయం, జీడికే ఓసిపి5 లో అధికారులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సింగరేణిలో అధికారులకు ఉచిత ఎలక్ట్రికల్, ఎలక్ట్రిసిటీ చార్జెస్, ఐఐటి / ఐఐఎం ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపు దీర్ఘకాలిక పదోన్నతులు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం డి లలిత్ కుమార్, క్వాలిటీ జిఎం డి భైద్య, సేఫ్టీ జిఎం మధుసూదన్, సిఎంఓఏఐ, బిఈసి వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్, ఏరియా ప్రసిడెంట్ బి. మల్లేష్, సెక్రెటరీ మాల్లేష్ పెరుమాల్ల శ్రీనివాస్, అన్ని డిపార్ట్మెంట్ల నుండి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 12:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భం గా బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భా గంగా, మంగళవారం మెట్ పల్లి స్టే డియం లో నిర్వహించిన క్రికెట్ పో టీలో ప్రెసిడెంట్ XI టీమ్ పై మెజి స్ట్రేట్ XI టీమ్ విజయం సాధించిం ది. ముందుగా టాస్ గెలిచి బ్యాటిం గ్ ఎంచుకున్న కెప్టెన్ కంతి మోహన్ రెడ్డి నిర్ణీత 15 ఓవర్లలో 129 పరు గులు చేయగా, మెజిస్ట్రేట్ టీమ్ 2 ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యం పూర్తిచేసి విజయం సాధించింది. మెజిస్ట్రేట్ జట్టు తరపున సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు మరి యు జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ బ్యాటింగ్ చేసారు. విజయం సాధించిన జట్టుకు ఆగ స్టు 15 రోజు బహుమతి ప్రధానం ఉంటుందని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీని వాస్ మరియు క్రీడా కార్యదర్శి బి గుల్లా శంకర్ లు తెలిపారు. ఈ క్రీడ లో ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, జా యింట్ కార్యదర్శి గజేల్లి రామ్ దా స్, ఈసి కార్యవర్గ సభ్యులు ఓగు లపు శేఖర్,మన్నె గంగాధర్, గురి జెలా గోపి, గజభీంకర్ వెంకటేష్, విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయు లు వట్టిమల్ల గంగాధర్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పా ల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

● వనపర్తి జిల్లా కేంద్రంలో క్రీడా పాఠశాల క్రికెట్ క్రీడ మైదానం


● హాకీ క్రీడా టర్ఫ్ మైదానం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి స్థల పరిశీన



**అక్షర వేదం/వనపర్తి:** వనపర్తి జిల్లా రానున్న కాలంలో క్రీడలకు పుట్టినిల్లుగా మారబోతుండని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో క్రీడల అభివృద్ధి పరంగా నూతనంగా చేపట్టబోయే పలు నిర్మాణాలకు వారు స్థలాల పరిశీలన చేశారు. వనపర్తి మెడికల్ కళాశాల పక్కనగల ఎనిమిదిన్నర ఎకరాలలో క్రీడా మైదానం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. వనపర్తి బాలుర జూనియర్ కళాశాల మైదానంలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి శిల పరిశీలన చేశారు. వనపర్తి జిల్లా జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల డిగ్రీ కళాశాల పక్కనగల మైదానంలో హాకీ టర్ఫ్ మైదానం ఏర్పాటుకు స్థల పరిశీలనం చేశారు. అనంతరం శ్రీనివాసపురం శివారులో 35 ఎకరాల్లో క్రీడా పాఠశాల ఏర్పాటు కు వారు స్థల పరిశీలన చేశారు. వీటి నిర్మాణాలకు త్వరలోనే పరిపాలన అనుమతులు జారీ అవుతాయని వీటికి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను వెంటనే సమర్పించాలని వారు అధికారులకు సూచించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు విద్యా రంగంలో పేరు గంచిన వనపర్తి జిల్లా కేంద్రాన్ని రానున్న కాలంలో క్రీడారంగంలోనూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా అన్ని వసతులను ఏర్పాటు చేస్తామని ఇక్కడి నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసే విధంగా తర్ఫీదు నుంచి క్రీడాకారులను తయారు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు, క్రీడా శాఖ అధికారులు, ఆర్డిఓ, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు 12 :** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన అటవీ సంరక్షణ చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, అటవీ, పోలీసు, ఆర్ అండ్ బి, పర్యాటక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ సంపద, వన్యప్రాణి సంరక్షణ, అక్రమ ఆక్రమణల నివారణ, ఎకో టూరిజం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై పటిష్ట పర్యవేక్షణ చేయాలన్నారు. ముఖ్యంగా ఇసుక రవాణా కారణంగా అటవీ ప్రాంతానికి కలుగుతున్న నష్టాన్ని నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు పునరుద్ధరణ కార్యక్రమాలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వన్యప్రాణులు, అటవీ ప్రాంతాలు మన భవిష్యత్ సంపద అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పి నవీన్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పర్యాటక శాఖ అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

# దగ్ధమైన గోధంను పరిశీలించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 12:** మెట్ పల్లి పట్టణ కేంద్రంలోని వ్య వసాయ మార్కెట్ యార్డులో దగ్ధ మైన గన్ని సంచిల గోదం ను పరి శీలించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వ కుంట్ల సంజయ్ ఈ సందర్భంగా వారు మెట్ పల్లి ఆర్డీవో కి పలు సూచనలు చేశారు పక్కన కాలనీ వాసులు నివాసం ఉన్నందున అ ధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎ ప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ముందు ముందు ఎటువంటి నష్టం జరగకుండా మళ్లీ ఇలాంటి సంఘ టనలకు తావు లేకుండా అధికారు లు చర్యలు చేపట్టాలని వారిని కో రారు రెండు రోజుల నుండి మం టలు ఆర్పడానికి కష్టపడుతున్న అ గ్నిమాపక సిబ్బందికి మరియు ము న్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, మున్సి పల్ కమిషనర్ మోహన్, ఇబ్రహీం పట్నం ఎమ్మార్వో వరప్రసాద్, వ్యవ సాయ మార్కెట్ చైర్మన్ గోవర్ధన్, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు మారు సాయిరెడ్డి ,ఆకుల ప్రవీణ్, మొరపు తేజ,జెడిసుమన్,సాగర్,భూమేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసినా జిల్లా పంచాయితి అధికారి










**అక్షర వేదం/జైపూర్ ఆగస్టు 12:** జిల్లా పంచాయితి అధికారి, మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని కాన్కూర్ గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా పంచాయితి అధికారి గ్రామంలోని వాడ వాడల తిరుగుతూ గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, రోడ్డు ప్రక్కన పిచ్చి మొక్కలు చూసి పంచాయితీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రతీరోజూ తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శి కి సూచించడం జరిగింది. షాపుల యజమానులు ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలను రోడ్డు ప్రక్కన పడవేయవద్దని, డస్ట్ బిన్ వాడాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ లో కంపోస్టు ఎరువు తయారు చేయాలని, స్మశాన వాటిక పరిశుభ్రంగా ఉంచాలని, పల్లె ప్రకృతి వనం మొక్కలను సంరక్షించాలని సూచించారు. త్రాగు నీటి వాటర్ ట్యాంకు లను పరిశీలించి క్లోరినేషన్ చేయించి శుభ్రమైన నీటిని మాత్రమే సరఫరా చేయాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా సరిపడా బ్లీచింగ్ పౌడర్, బై లార్వా నిల్వ ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి సూచించడం జరిగింది. అనంతరం, గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంను సందర్శించి ఓటర్ లిస్టు మెర్జింగ్ ప్రక్రియను పరిశీలించి తప్పులు లేకుండా మెర్జింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, పి ఏ ఐ డేటాను పంచాయితి కార్యదర్శుల సంతకంతో సేకరించాలని సూచించారు. ఇట్టి పర్యటనలో జిల్లా పంచాయితి అధికారి శ్రీ డి. వేంకటేశ్వర రావు, ఎంపీఓ శ్రీ శ్రీపతి బాపు రావు, ఇందారం పంచాయతీ కార్యదర్శి శ్రీ ఏ.సుమన్, కాన్కూర్ పంచాయతీ కార్యదర్శి శ్రీ బి.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్డీసీ



**అక్షర వేదం/కోటపల్లి ఆగస్టు 12:** మంచిర్యాల జిల్లా కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్ డీ సీ గడియారం శ్రీనివాస్ మంచిర్యాల లో లంచం తీసుకుండగా పట్టుకున్న ఏ సీ బీ అధికారులు. ఉద్యోగ విరమణ పొందిన సి హెచ్ ఓ తోట వేముకటేశ్వర్లు నుండి 6వేల రూపాయలు వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

# ప్రతి భారతదేశ పౌరుడు ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి ఆగస్టు/12:** ప్రతి ఒక్క వ్యక్తికి జెండా ఎగరవేసే అవకాశం మన ప్రియతమ నేత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కల్పించారు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం లో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు టపాల రామాంజనేయులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరికి ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేస అవకాశం మన ప్రియతమ నేత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కల్పించడం మనకు ఎంతో ఆనందం గతంలో 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా ఏ ఒక్కరికి అవకాశం ఇవ్వలేదు కేవలం ఆఫీసర్లకు అధికారులకు మాత్రమే ఈ అవకాశం కల్పించడం జరిగింది కానీ దేశం ప్రపంచం గర్వించదగ్గ ఆనందపడే విషయం ప్రతి ఒక్కరికి ఈ అవకాశం కల్పించడం చాలా ఆనందంగా ఉన్నది అదే విధంగా మోడీజీ దేశ భద్రత విషయంలో మొన్ననే సాటి చెప్పిన ఘనత సింధూర్ విజయం పాకిస్తాన్ నడిబొడ్డున మన బాంబులకు దద్దరిల్లిన పాకిస్తాన్ ఇకపై మన దేశం వైపు చూడాలన్న వణుకు పుట్టుతున్నటువంటి



కార్యక్రమం చేయడం జరిగినది అదేవిధంగా దేశంలో లిఆర్థికంగా ఎలాంటి అవినీతి లేకుండా పరిపాలన దేశ భద్రత మరియు ఈరోజు ప్రపంచ దేశాలలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు దీటుగా మన భారతదేశాన్ని ముందుకు నడిపిస్తున్నటువంటి మన మోడీజీ ఈరోజు ఎక్కడో కిందిస్థాయిలో ఆర్థికంగా ఉన్న మన దేశం ఈ పదకొండు సంవత్సరాలలో నాలుగవ స్థానానికి తెచ్చిన ఘనత మన మోడీజీకే దక్కుతున్నది అదే విధంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అర్హులందరికీ ఎలాంటి అవరోధాలు లేకుండా ఇస్తున్న ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అదే మన బిజెపి ప్రభుత్వం కాబట్టి భవిష్యత్తులో కూడా మంచి ఆదరణతో దేశాన్ని దేశ భద్రతను విద్యను వైద్యం న్యాయాన్ని ఎలాంటి అవినీతి లేకుండా పాలన అందించడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉన్నది కావున ప్రతి ఒక్కరు కూడా బిజెపికి మద్దతు ఇవ్వాలని రేపు రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎగ్ బోటే ఐజ పట్టణ అధ్యక్షులు భగత్ రెడ్డి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు భీమ్సేన్ రావు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, వెంకటాపురం మహేష్ పులికల్ రాజశేఖర్ సిందనూరు నరసింహులు జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ స్వామి టి నరసింహులు లక్ష్మణ ఆచారి పులికల్ భీమన్న ఐజ రాజశేఖర్ పర్దీపురం శివ మరియు తదితరులు పాల్గొనడం జరిగినది

## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ వినతి పత్రం అందజేత



**అక్షర వేదం/కాటారం, ఆగష్టు, 12 :** కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో సహజ వనరులైనటువంటి మట్టి, ఇసుక, అక్రమంగా దోపిడి చేసి ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ ప్రజల ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకు కిందిస్థాయి నుంచి హ్యూమన్ రైట్స్ కమిషన్ వరకు వినత అందజేసిన ఫలితం లేకపోయిందని, ఇప్పటికైనా మంత్రిగారు స్పందించి అధికారులతో కుమ్మక్కై అక్రమంగా దోపిడి గురవుతున్న మట్టి ఇసుక తవ్వకాలకు సహకరిస్తున్నారని తక్షణమే అక్రమ తవ్వకాలకు పాల్పడ్డ వ్యక్తులపై అదేవిధంగా స్పందించని, అధికారులపై పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా కాటారం సబ్ డివిజన్ అభివృద్ధికై యువత వ్యవసాయ కూలీలకు, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే దానికోసం ఆర్థికంగా కాటారం ను అభివృద్ధి చేసే దానికోసం కాటారం సబ్ డివిజన్ కేంద్రంగా వంద పడకల ఆసుపత్రి, డిజిటల్ లైబ్రరీ, మినీ స్టేడియం, సకల సౌకర్యాలు ఉండే విధంగా స్కిల్ కోచింగ్, సెంటర్లతోపాటు విద్యా రంగాన్ని అభివృద్ధి చేసే విధంగా ఎడ్యుకేషనల్ హబ్ని ఏర్పాటు చేసి కాటారం సబ్ డివిజన్ ని అభివృద్ధి చేసే విధంగా మంత్రి చొరవ తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.

# నగర అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి...

**• అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 12:** భవిష్యత్ తరాలకు రామగుండం నగరం బంగారు బాట అవుతుందని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. టియుఎఫ్ ఐడిసి నిధులు రూ 10.00 లక్షల అంచనా వ్యయంతో సప్తగిరి కాలనీ లో, రూ 12.00 లక్షల అంచనా వ్యయంతో ఖాజీపల్లి లో నిర్మాణం చేపట్టనున్న సి సి రోడ్డు, యుజిడి నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ తో కలిసి మంగళవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామగుండం నగరంలో గణనీయమైన మార్పు కనిపిస్తుందని అన్నారు. నగరంలో అన్ని కాలనీలలో రోడ్లు, డ్రై నేజీలు, మంచినీరు, వీధి దీపాలు సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు. అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని, గతంలో సప్తగిరి కాలనీ వరద మయమైనప్పుడు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన వెంటనే వరద నీటి కాలువతో పాటు రోడ్డు సౌకర్యం అందుబాటులోకి





తీసుకువచ్చామని అన్నారు. సప్తగిరి కాలనీకి ఇక వరద ముప్పు ఉండదని అన్నారు. భూములు తీసుకున్న ఎన్టిపిసి సంస్థ తో పాటు గత పాలకుల నిర్లక్ష్యానికి గురయిన ఖాజీపల్లి ని ఇప్పుడు అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని అన్నారు. చీకట్లో మగ్గుతున్న ఈ ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్, వీధి దీపాలను ఏర్పాటు చేసి కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు. అభివృద్ధి పనులన్నీ అధికారుల పర్యవేక్షణలో నాణ్యతగా జరుగుతున్నాయని అన్నారు. అందంగా తీర్చిదిద్దుతున్న ఈ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు కూడా సహకరించి చెత్త బయట వేయకుండా మున్సిపల్ వాహనానికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ ముస్తాఫా, కొలిపాక సుజాత, నగర పాలక సంస్థ సూపరిం టెండింగ్ ఇంజనీర్ శివానంద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజా జమీల్ అహ్మద్, ఎఇ లు మీర్, చంద్రమౌళి, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలందరికీ ఓటు హక్కును కల్పించిన మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్'.



**అక్షర వేదం/డోర్నకల్ ఆగష్టు 12:** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నమస్కారం. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని, మోడీ ప్రభుత్వం కాలరాస్తోంది. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కే విధంగా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.మన బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దొంగ ఓట్ల అక్రమాల వివరాలను బహిర్గతం చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ స్పష్టం చేశారు.ఆయన మాట్లాడుతూ – "డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే రాజ్యాంగ సూత్రాలను రక్షించడం మన అందరి బాధ్యత. ఓటు హక్కును మోసపూరితంగా వాడే వారి పై కఠిన చర్యలు తీసుకునే వరకు ఈ పోరాటం ఆగదు" అన్నారు.

# చిన్నారుల అశ్లీల వీడియోల కేసులో ఇద్దరి అరెస్ట్

**అక్షర వేదం/మందమర్రి ఆగస్టు 12:** చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో షేర్ చేసిన కేసులో మందమర్రికి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటువంటి చర్యలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసులు హెచ్చరించారు. జాతీయ సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లోయిటెడ్ చిల్డ్రన్ (ఎన్ సీమెక్) అందించిన సమాచారం ఆధారంగా, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఈ కేసును మందమర్రి పోలీసులకు అప్పగించింది. దీనిపై స్పందించిన మందమర్రి ఎస్సై రాజశేఖర్ సైబర్ చట్టం కింద రెండు కేసులు నమోదు చేశారు. అనంతరం, మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి దర్యాప్తు చేసి,




నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాకు వివరాలు వెల్లడించిన ఇన్‌స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి, "నాలుగు గోడల మధ్య కూర్చుని తమ మొబైల్స్‌లో చిన్నారుల అశ్లీల వీడియోలు లేదా ఫోటోలు చూసినా, ఇతరులకు పంపినా ఎవరికీ తెలియదు అనే భ్రమలో చాలామంది ఉంటున్నారు. కానీ, వారికి తెలియకుండానే వారు నేరస్తులుగా మారుతున్నారు. తెలిసి చేసినా, తెలియక చేసినా చట్టం దృష్టిలో ఇటువంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయి" అని స్పష్టం చేశారు. ఇంటర్‌నెట్‌లో చిన్నారుల అశ్లీలతను వెతకడం, షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం లేదా ప్రచారం చేయడం అత్యంత తీవ్రమైన నేరాలు. ఇటువంటి చర్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపైనా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ సైబర్ పెట్రోలింగ్ ద్వారా నిఘా ఉంచి, చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. సమాజంలో చిన్నారుల రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అశ్లీల విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## ఉపాధ్యాయుల గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం




**అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు, 12 :** మంగళవారం భూపాలపల్లి మున్సిపాల్టీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని రోగుల హాజరు పట్టిక, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి జరుగుతున్న వైద్య సేవలపై వైద్యులతో మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవసరమైన వ్యాక్సిన్లు, ఇతర మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం ప్రక్కనే ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం, పొంతన లేని సమాధానాలు చెప్పడంపై అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కారణం లేకుండా గైర్హాజరు కావడం, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ లకు తాళాలు వేసి ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారి యొక్క లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని బాగా చదవాలని సూచించారు. విద్యార్థి లక్ష్య సాధనకు 10వ తరగతి మొదటి మెట్టు అని ప్రతి విద్యార్థి బాగా చదవాలని, మంచి మార్కులు సాధించాలని సూచించారు. వంటగదిని పరిశీలించి భోజనం ఏవిధంగా ఉందో పరిశీలించారు. స్టోర్ రూమ్ లో సానులు భద్రపరచడానికి అవసరమైన ర్యాక్ లు అందిస్తామని తెలిపారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఎంహెచ్ఓ శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిఓ నాగరాజు ఆర్.ఐ రామస్వామి, హాస్టల్ వార్డెన్ సమ్మయ్య, డాక్టర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న మూడు రోజులు జిల్లాకు రెడ్ అలెర్ట్



**• వాతావరణ శాఖ సూచన మేరకు ఉన్నందున జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.**

**అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు 12 :** మంగళవారం ఐడిఓసికార్యాలయంలో రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సమాచారంపై అత్యవసరంగా పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, అగ్నిమాపక, పంచాయతి రాజ్, విద్యుత్తు, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖల అఅధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర సేవల దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అత్యవసర సేవలకు కార్యదర్శి స్థాయి నుండి జిల్లా అధికారులు వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు ప్రజలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24/7 పనిచేసే కంట్రోల్ రూము నంబర్ 9030632608 కు కానీ పోలీస్ కంట్రోల్ రూము నంబర్ 100కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. పశువులను ఆరుబయట మేతకు వదలకుండా ఇంటి పట్టునే వరద చేరని ప్రాంతాల్లో సురక్షితంగా ఉంచాలని సూచించారు. టైం టు టైం సిబ్బంది అలర్ట్ గా ఉండాలని ఆయన ఆదేశించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగడానికి విళ్లేదని అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకుని క్షేత్రస్థాయిలో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. తన అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని స్పష్టం చేశారు. చెరువుల సామర్థ్యాలను పరిశీలించి పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారు లను ఆదేశించారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావొద్దని, ఏ సమయంలో కుండపోత వర్షం పడుతుందో తెలీదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. .పొంగి పొర్లుతున్న వాగులు దాటకుండా పటిష్ట బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులు, వాగులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్న అని తెలిపిన మంత్రి

**● గత ప్రభుత్వం దోషులను తప్పించే ప్రయత్నం చేసింది**



**అక్షర వేదం/మంథని, ఆగస్టు12:** గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసు విచారణను సీబీఐకి అప్పగించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వాగతించారు.ఇది న్యాయ వ్యవస్థపై ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగించిందని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ కేసులో అసలు దోషులు,వారికి సహకరించిన అప్పటి ప్రభుత్వ పెద్దలకు శిక్ష పడితేనే ఆ కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు.మంథనిలో నడిరోడ్డుపై అడ్వకేట్ వామన్ రావు దంపతులు హత్యకు గురైతే అప్పటీ బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. నిష్పక్షపాతంగా విచారణ చేయకుండా అసలు దోషులను కాపాడిందన్నారు.తన కుమారుడు,కోడలిని కోల్పోయిన ఆ వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం చేయాల్సిన అప్పటి ప్రభుత్వ పెద్దలు విచారణను తప్పుదోవ పట్టించి అసలు హంతకులను కాపాడారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని ప్రజా సంఘాలు,కాంగ్రెస్ పార్టీ కోరిన పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు.చివరకు న్యాయమే గెలుస్తుందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన పంచాయతీ కార్యదర్శి శ్రావణికి అండగా నిలిచిన పే బ్యాక్ సొసైటీ

**అక్షర వేదం/జైపూర్ ఆగస్టు 12:** గతనెల 25వ తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడిన జైపూర్ మండలం టేకుమట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీమతి శ్రావణి చికిత్స కోసం జిల్లాలో గల ప్రభుత్వ ఉద్యోగులు తమ వంతు ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారని ఈరోజు అనగా తేది: 12.08.2025 రోజున శ్రావణిని వారి స్వగృహంలో పరామర్శించిన సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్ రావు పే బ్యాక్ సొసైటీ సభ్యులను కొనియాడారు.ఇదే సందర్భంగా పే బ్యాక్ సొసైటీ, మంచిర్యాల జిల్లా వ్యవస్థాపకులు దాసరి వెంకట రమణ, జాడి రామ్ కుమార్ మాట్లాడుతూ, ఆపద సమయంలో శ్రావణి చికిత్స కోసం మద్దతుగా నిలిచిన జిల్లాలోని ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో మంది ఉద్యోగులు తమ దాతృత్వం చాటారని, వారి ఆర్థిక సహాయం వల్లనే శ్రావణి తగిన సమయంలో మంచి చికిత్స పొందగలిగారని వారి సహాయం మరువలేనిదని చెప్పారు.ఈ దాతృత్వ కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యోగులు శాఖలకు అతీతంగా స్పందించారని, వేరే జిల్లాల్లో పని చేస్తున్న ఉద్యోగులు సైతం ముందుకు వచ్చారని హర్షం వ్యక్తం చేశారు.ఇక ముందు కూడా మంచిర్యాల జిల్లాలో పని చేస్తున్న ఏ ఉద్యోగికి అయినా సరే ఆపద వచ్చినప్పుడు పే బ్యాక్ సొసైటీ ఖచ్చితంగా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావ్ మాట్లాడుతూ, శ్రావణికి అండగా నిలిచిన పే బ్యాక్ సొసైటీని మరియు మద్దతుగా నిలిచిన ఉద్యోగులందరిని అభినందించారు.ఈ సందర్భంగా శ్రావణి కుటుంబ సభ్యులకు శ్రావణి ఆరోగ్యం గురించిన జాగ్రత్తలు చెప్పి





జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్ రావ్ చేతుల మీదుగా పండ్లను అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ దాసరి నరేందర్, పంచాయతీ కార్యదర్శులు సుమన్, సాయి,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# 'శ్రమ దానం చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు

**● నేడు 8వ వార్డ్ లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం**



**అక్షర వేదం /మరిపెడ:-ఆగష్టు 12:** గౌరవ డిప్యూటీ స్పీకర్.. ప్రభుత్వ విప్.. డోర్నకల్ శాసన సభ్యులు.. డాక్టర్. జాటోత్ రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు నేడు 8వ వార్డ్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. వార్డులోని ఇందిరా కాలనీ లో పెరిగిన మొక్కలను ..చెత్త ను తొలగించి శుభ్రం చేశారు.. ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు భాషిపంగు రవికాంత్,8వ వార్డ్ ఇంచార్జ్ బానోతు వెంకన్న,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,మండల యూత్ ఉపాధ్యక్షులు జాటోత్ సురేష్ నాయక్ ,అనంతగిరి రవి, ఇంకా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ.. యుద్ధ ప్రాతిపాదికన సాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా రేపు 9వ వార్డ్ లో జరిగే శ్రమధానం కార్యక్రమం లో 15 వార్డు లకు చెందిన ఇంచార్జి లు బి.ఎల్.ఒ లు ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు.. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు..

# "తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో రెండవ మహాసభ సభ





**అక్షర వేదం/మరిపెడ :- ఆగష్టు 12:** తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్,తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర రెండవ మహాసభ హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించగా"" తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర రెండవ మహాసభ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన """అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి""తాటికొండ రాజయ్య మాజీ ఉపముఖ్యమంత్రి"సభ అనంతరం" రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్" తో " మాజీ ఉపముఖ్యమంత్రి"తాటికొండ రాజయ్య "తో"తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ మండల అధ్యక్షులు చింత వెంకన్న"

# మంథని బస్టాండ్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పట్ల వినతిపత్రం

**అక్షర వేదం/మంథని,ఆగస్టు12:** మంథని పట్టణ బిజెపి నాయకులు మంగళవారం రోజున బస్టాండ్ సందర్శించి ప్రయాణికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం సమర్పించడం జరిగింది.బస్టాండ్ లో ప్రయాణికులు ప్లాట్ ఫారం పై నుంచి నేరుగా బస్సులోకి ఎక్కే విధంగా,స్టాపర్స్ ని అనుసరించి బస్సులను ఆపే విధంగా చూడాలని ఇప్పుడు అనుసరిస్తున్న విధానం వల్ల ప్రయాణికులు ప్లాట్ ఫారం దిగి బస్సు లు ఎక్కాల్సిన పరిస్థితి ఉందని దీనివల్ల వృద్ధులకు చిన్నపిల్లలతో ఉన్న ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందన్నారు.దీనిపట్ల వెంటనే డ్రైవర్ సోదరులకు తక్షణ ఆదేశం ఇవ్వాలని బస్టాండ్ మూత్రశాల డ్రైనేజీ ల వద్ద చెత్త చెదారం నిండి దాని ద్వారా వచ్చే దుర్గంధంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ప్రయాణికుల కొరకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని బస్టాండ్ ఆవరణలో ఆవులు, ఇతరత్ర జంతువులు తిరగకుండా చూడాలని వినోదం కొరకు టీవీ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది,దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కౌన్సిల్ మెంబర్ బీజేపీ సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్,పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు పాల్గొనడం




జరిగింది..

# మండల స్థాయిలో టిఎల్ఎం మేళ ఆరంభం



**అక్షర వేదం/మంథని,ఆగస్టు 12:** మంథని మండల ప్రాథమిక స్థాయి లో భోధించే ఉపాధ్యాయులచే ఏర్పాటు చేసిన టిఎల్ఎం మేళా ను మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంబించారు. మంథని మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తాము తయారు చేసిన భోదన అభ్యాసన ఉపకారణాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన పాఠశాలలకు బహుమతి ప్రధానం నిర్వహించారు.బెస్తపల్లి,ఎరుకల గూడెం,చిన్న ఓదాల, భీమ్రావుపేట్,ఖాన్ సాయి పేట,మఠం వీధి,అక్కేపల్లి బాలికల ప్రాథమిక పాఠశాల,జేబీఎస్ ఉప్పట్ల ప్రాథమిక పాఠశాలలకు కార్యక్రమ విజేతలుగా బహుమతులు లభించాయి.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు జె సురేష్ కుమార్,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్,డిఆర్పి ప్రవీణ్,మండల రిసోర్స్ పర్సన్లు ఎర్రం రమేష్,ఈర్ల రమేష్,లోకే రాజ్ పవన్,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమల రక్షణ బిఎంఎస్‌తోనే సాధ్యం..!

**● సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యంతో కార్మిక హక్కులకు భంగం కలుగుతుంది ● కోల్ ఇండియా మాదిరిగా సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలి ● సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు ఇవ్వాలి: జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండ్**

**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 12:** బిఎంఎస్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన మంగళవారం బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ, దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమ, సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కార్మిక హక్కుల సంరక్షణ కొరకు దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. జూలై 23నుండి సెప్టెంబర్ 17వరకు దేశవ్యాప్త ఆందోళనలు, ప్రజా ఉద్యమాలు చేస్తూ.. కార్మికులను, కాంట్రాక్ట్ కార్మికులను, ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ.. దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గుగని, సింగరేణి పరిశ్రమ సమస్యలను పరిష్కారం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమలలో సభ్యత్వ వెరిఫికేషన్ ఆధారంగా



నడుస్తున్న పద్ధతిని సింగరేణిలో అమలు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేసారు. మైన్స్ మినరల్స్ డెవలప్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ 2015 ప్రకారం వేలంపాట ద్వారా నూతన బొగ్గు గనులను సాధించుటకు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని, సింగరేణి సంస్థలో మితిమీరిన రాజకీయ జోక్యంతో కార్మికుల హక్కులకు భంగం కలుగుతుందని ఆరోపించారు. పారిశ్రామిక చట్టాల వివాదం ప్రకారం కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు, బొగ్గు బకాయిలు రూ.39,669 కోట్లు వెంటనే సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సభలో నాయకులు రమాకాంత్, పులి రాజారెడ్డి, యతిపతి సారంగపాణి, పొన్నమనేని వేణుగోపాలరావు, మాదాసి రవీందర్, ఆకుల హరిణ్, కవ్రాపుల మహేష్, సాయివేణి సతీష్, వడ్డేపల్లి కుమారస్వామి, గట్టు శ్రీనివాస్, రౌతు రమేష్, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, పోరండ్ల వెంకటేశం, సల్వాజ్ మనోహర్రావు, నిరంజన్, కే రమేష్, వేణు కుమ్మరి నాగేష్, పాల్గొన్నారు.

# ఆసియాకప్‌కు సిద్ధమవుతున్న బుమ్రా !



ఆసియాకప్ 2025 టోర్నీకి ముందు టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో మూడు మ్యాచ్‌లే ఆడిన టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసియా కప్ 2025 టోర్నీ ఆడనున్నాడు. పనిభారం కారణంగా ఈ టోర్నీకి బుమ్రా దూరంగా ఉంటాడని ప్రచారం జరిగింది. కానీ తాజా సమాచారం ప్రకారం ఆసియాకప్ ఆడేందుకు బుమ్రా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రా.. ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నుంచి అతనికి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది.బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నుంచి భారత క్రికెటర్ల ఫిట్‌నెస్ రిపోర్ట్స్ అందిన తర్వాత అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ ఆగస్ట్ 19, 20వ తేదీల్లో సమావేశం కానుంది. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. హెర్నియా సర్జరీ నుంచి కోలుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. ఇంగ్లండ్ పర్యటనలో దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్ ఆసియా కప్‌తో టీ20 ఫార్మాట్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో జరిగిన టీమిండియా ఆఖరి టీ20 సిరీస్‌కు గిల్ దూరంగా ఉన్నాడు. ఆ సిరీస్‌లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు.అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలతో కూడిన బ్యాటింగ్ లైనప్‌నే ఆసియాకప్‌లో కొనసాగించే అవకాశం ఉంది. కీపర్‌గా బ్యాటర్‌గా సంజూ శాంసన్ సత్తా చాటాడు. అతనికి బ్యాకప్‌గా జితేశ్ శర్మ లేదా ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించనుంది. ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉండటంతో జట్టు ఎంపిక సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వనున్నారు. రెండో పేసర్‌గా అర్ష్‌దీప్ సింగ్ ఆడనుండగా.. మూడో పేసర్‌గా ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణాల మధ్య పోటీ నెలకొంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో 25 వికెట్లు తీసిన ప్రసిధ్ కృష్ణవైపు సెలెక్టర్లు మొగ్గు చూపవచ్చు. స్పిన్ ఆల్‌రౌండర్ల కోటాలో అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఆడనున్నారు. వన్డేల్లో కీపర్‌గా కొనసాగుతున్న కేఎల్ రాహుల్ రీఎంట్రీ ఇవ్వడం కూడా కష్టమే.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో టీమిండియా బౌలింగ్ బలం పెరగనుంది. బుమ్రా వేసే నాలుగు ఓవర్లు జట్టుకు కీలకం కానున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా చివరిసారిగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా(2/18) తన ప్రదర్శనతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఐపీఎల్‌లోనూ బుమ్రా మెరుగైన ప్రదర్శనే చేశాడు.

## అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతన్నంత వరకు

# రోహిత్, విరాట్‌లకు ఢోకా లేదు

## టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్




టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే కెరీర్ ఫ్యూచర్ గురించి కొన్ని రోజులుగా తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఈ ఇద్దరూ 2027 వరల్డ్‌కప్‌లో ఆడాలనుకుంటున్నప్పటికీ, దీనిపై బీసీసీఐ సుముఖంగా లేదని వార్తలు వస్తున్నాయి. 2025 అక్టోబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా సిరీసే ఆఖరిదని ప్రచారం కూడా జరుగుతోంది. అయితే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తాజా కామెంట్స్ ఆసక్తి రేపుతున్నాయి. రోహిత్, విరాట్ వన్డే ఫ్యూచర్‌పై విలేకరులు అడిగిన ప్రశ్నకు గౌతమ్ గంభీర్ నేరుగా కాకపోయినా, పరోక్షంగా సమాధానమిచ్చాడు. 2027 వన్డే వరల్డ్‌కప్‌కు ఇంకా చాలా సమయం ఉందని, ఈ మెగా టోర్నీకంటే ముందు 2026 టీ20 ప్రపంచకప్ ఉంటుందని చెప్పాడు. ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యం కూడా అదేనన్నాడు. అయితే ఫామ్‌లో ఉండి, వీలైనన్ని ఎక్కువ పరుగులు చేసినంత వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకు ఎలాంటి ఢోకా ఉండదని తెలుస్తోంది. "వన్డే వరల్డ్ కప్ కంటే ముందు టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఇది చాలా పెద్ద టోర్నమెంట్. కాబట్టి ప్రస్తుతం మా దృష్టి మొత్తం దానిపైనే ఉంది. 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌కు ఇంకా రెండున్నరేళ్ల టైమ్ ఉంది. అయితే అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతన్నంత వరకు వయసు అనేది ఓ సంఖ్య మాత్రమే అని నేను ఎప్పుడూ చెబుతుంటా" అని గంభీర్ అన్నాడు. కాగా, ఈ ఏడాది ముగిసేలోపు టీమ్ఇండియా ఆరు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత నవంబర్‌లో సౌతాఫ్రికాతోనూ మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొననుంది. ఇలా టీమ్ఇండియాకు 2025లో మొత్తం ఆరు వన్డే మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ సిరీస్‌ల్లో రోహిత్, విరాట్ దాదాపు బరిలోకి దిగడం ఖాయమే. అయితే ఈ సిరీస్‌ల్లో ప్రదర్శన ఆధారంగానే రోహిత్, విరాట్ ఫ్యూచర్ ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.

# త్వరలో సల్మాన్ కొత్త ఐపీఎల్ టీమ్




క్రికెట్, బాలీవుడ్ మధ్య చాలా కాలం నుంచి మంచి అనుబంధం ఉంది. ఐపీఎల్ దీనిని మరింత బలోపేతం చేసింది. బాలీవుడ్ స్టార్స్ అయిన షారుఖ్ ఖాన్, ప్రీతి జింటా చాలా కాలం నుంచి ఐపీఎల్ ఫ్రాంచైజీలైన కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌కు యజమానులుగా ఉన్నారు. ఒకానొక సమయంలో శిల్పా శెట్టి కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. అయితే, ఇటీవల సల్మాన్ ఖాన్‌ను కూడా ఐపీఎల్‌లో టీమ్ ఎందుకు కొనకూడదు అని అడిగితే, ఆయన ఇచ్చిన సమాధానం ఆశ్చర్యపరిచింది. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌ను మీరు ఎప్పుడైనా ఐపీఎల్‌లో టీమ్ కొనాలనుకుంటున్నారా అని అడిగారు. దీనికి సల్మాన్ స్పందిస్తూ.. ఐపీఎల్‌కు ఇప్పుడు మేము చాలా ముసలివాళ్లం అయ్యామని నవ్వుతూ సమాధానం చెప్పారు. కాగా, ఈ సంవత్సరం సల్మాన్ ఖాన్ ఐఎస్‌పీఎల్ (ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్) లో ఢిల్లీ ఫ్రాంచైజీకి యజమానిగా మారారు. ఐపీఎల్ మొదటి సీజన్ అయిన 2008లోనే తాను ఒక జట్టుకు యజమానిగా మారే అవకాశం వచ్చిందని సల్మాన్ ఖాన్ వెల్లడించారు. కానీ, ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే నాకు ఐపీఎల్ ఆఫర్ వచ్చింది. కానీ నేను తీసుకోలేదు. దీని గురించి నేను ఇప్పుడు బాధపడటం లేదు, సంతోషంగా ఉన్నానని సల్మాన్ ఖాన్ అన్నారు. షారుఖ్ ఖాన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీలో 55 శాతం వాటాలు కలిగి ఉన్నారు. మిగిలిన 45 శాతం వాటాలు జూహీ చావ్లా భర్త జై మెహతాకు చెందిన మెహతా గ్రూప్ వద్ద ఉన్నాయి. ప్రీతి జింటా 2008 నుంచి పంజాబ్ కింగ్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. ఆమెకు ఆ జట్టులో 23 శాతం వాటాలు ఉన్నాయి. శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా 2009లో రాజస్థాన్ రాయల్స్‌లో 11.9 శాతం వాటాలు కొనుగోలు చేశారు. ఈ వాటాలు 2015 వరకు వారి దగ్గరే ఉన్నాయి. అక్షయ్ కుమార్ ఏ జట్టుకు యజమాని కానప్పటికీ, చాలా ఏళ్ల క్రితం ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నారు. నష్టాలను తగ్గించుకోవడానికి ఢిల్లీ ఈ ఒప్పందం చేసుకుంది.




# ఈ ఏడాది టీమిండియా పూర్తి షెడ్యూల్ విడుదల

ఆసియా కప్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈసారి ఆసియా కప్ యూఏఈలో సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరగనుంది. భారత క్రికెట్ జట్టు గ్రూప్ Aలో పాకిస్తాన్‌తో తలపడనుంది. ఇదే గ్రూపులో ఒమన్, యూఏఈ కూడా ఉన్నాయి. అంటే, సూపర్ 4కి భారత్, పాక్ అర్హత సాధించే బలమైన జట్లుగా ఉన్నాయి. ఒకవేళ సూపర్ 4కు చేరినా, మరోసారి భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరగనుంది. మరోవైపు సెప్టెంబర్‌లోనే మహిళల ప్రపంచ కప్ కూడా ప్రారంభం కానుంది. ఈ సంవత్సరం టీమ్ ఇండియా పూర్తి షెడ్యూల్, మ్యాచ్‌ల వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు ఆడుతున్నాయి, వీటిని నాలుగు జట్ల చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి వస్తుంది. గ్రూప్ నుంచి రెండు జట్లు సూపర్ 4కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో ప్రతి జట్టు ఇతర 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఒకవేళ భారత్, పాక్ సూపర్ 4కి చేరుకుంటే.. మరోసారి దాయాదులు తలపడతాయి. ఆసియా కప్‌లో ఇండియా మొత్తం 6 మ్యాచ్‌లు ఆడుతుంది. ఫైనల్‌కు చేరుకుంటే, కనుక మొత్తం 7 మ్యాచ్‌లు అవుతాయి. సెప్టెంబర్ 14న భారత్, పాక్ మధ్య ఒక మ్యాచ్ ఖచ్చితంగా ఉంది. గ్రూప్ %ూ% నుంచి భారత్, పాకిస్తాన్ సూపర్ 4కి వెళ్లే అవకాశం ఉంది, ఆ మ్యాచ్ తేదీ గ్రూప్ దశ ముగిసిన తర్వాత నిర్ణయిస్తారు. ఒకవేళ భారత్, పాకిస్తాన్ జట్లు ఫైనల్‌కు చేరుకుంటే, ఆసియా కప్‌లో భారత్, పాక్ మధ్య మొత్తం 3 మ్యాచ్‌లు జరుగుతాయి. 28వ తేదీన ఆసియా కప్ ముగిసిన తర్వాత, టీమ్ ఇండియా వెస్టిండీస్‌తో 2 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. దీని తరువాత, ఆస్ట్రేలియా పర్యటనలో 3 వన్డేలు మరియు 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడబడుతుంది. ఇక్కడ విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ తిరిగి వస్తున్నారు, వీరు ఇప్పుడు %ాణ×% ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. దీని తరువాత భారత్-దక్షిణాఫ్రికా టెస్ట్, వన్డే మరియు టీ20 సిరీస్ ఉంటుంది. భారత మహిళల జట్టు సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌తో 2 వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. భారతదేశంలో జరగనున్న ప్రపంచ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 30న శ్రీలంకతో ఉంది.

# ఆసీస్‌పై సౌతాఫ్రికా ఘన విజయం!



ఆస్ట్రేలియా పర్యటనలో ఎట్టకేలకు సౌతాఫ్రికా తొలి విజయాన్నందుకుంది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఓడిన సఫారీ టీమ్.. ఆ పరాజయం నుంచి త్వరగానే తేరుకుంది. మంగళవారం ఆతిథ్య ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో 53 పరుగుల తేడాతో గెలుపొందింది. జూనియర్ ఏబీడీ, డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసకర శతకంతో సౌతాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ గెలుపుతో మూడు టీ20ల సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. సిరీస్ డిసైడర్ అయిన మూడో టీ20 శనివారం జరగనుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 218 పరుగుల భారీ స్కోర్ చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ (56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 125 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగాడు. అతనికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో 3 ఫోర్లతో 31) రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో గ్లేన్ మ్యాక్స్‌వెల్(2/44), బెన్ ద్వార్షుయిస్(2/24) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్, ఆడమ్ జంపా చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం ఆస్ట్రేలియా 17.4 ఓవర్లలో 165 పరుగులకే కుప్పకూలి ఓటమిపాలైంది. మరోసారి టీమ్ డెవిడ్(24 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ మిచెల్ మార్ష్(13 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22), అలెక్స్ క్యారీ(18 బంతుల్లో 3 ఫోర్లతో 26) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో క్వెనా మఫకా(3/57), కోర్బిన్ బోచ్(3/20) మూడేసి వికెట్లు తీయగా.. మార్క్‌రమ్, పీటర్ రబడా తలో వికెట్ తీసారు.

# నెంబర్ 3లో అభిమన్యు ఈశ్వరన్‌ను ఆడించాలి

## • టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా విజయంతో ముగించింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో అసాధారణ ప్రదర్శన కనబర్చిన టీమిండియా 2-2తో సిరీస్‌ను సమం చేసుకుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అశ్విన్ రిటైర్మెంట్ అనంతరం బరిలోకి దిగిన తొలి సిరీస్‌లోనే టీమిండియా అద్వితీయమైన ప్రదర్శన చేసింది. నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన శకాన్ని ఘనంగా ప్రారంభించాడు. ఈ సిరీస్‌లో టీమిండియా అన్ని విభాగాల్లో రాణించింది. కానీ నెంబర్ 3 స్థానం నుంచి మాత్రం ఆశించిన పరుగులు రాలేదు. ఈ స్థానంలో ఆడించిన కరుణ్ నాయర్, సాయి సుదర్శన్‌లు ఒక్కో హాఫ్ సెంచరీ మాత్రమే నమోదు చేశారు. దాంతో శ్రేయస్ అయ్యర్‌ను ఈ స్థానంలో ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం అభిమన్యు ఈశ్వరన్‌ను ఈ స్థానంలో ఆడించాలని సూచించాడు. ఇంగ్లండ్ పర్యటనలో అతనికి ఒక్క మ్యాచ్‌లో అవకాశం దక్కలేదు. అంతకుముందు ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా అతను బెంచ్‌కే పరిమితమయ్యాడు. దాంతో అతను ఇప్పటి వరకు



అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయలేదు. ఈ క్రమంలోనే మూడో స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు ఒక అవకాశం ఇవ్వాలని గంగూలీ సూచించాడు. ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు లోటుగా కనిపించిన స్థానం ఇది మాత్రమేనని చెప్పాడు. 'అభిమన్యు ఈశ్వరన్‌కు ఇంకా చాలా వయసు ఉంది. అతనికి అవకాశం వస్తుందని నేను నమ్ముతున్నాను. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా పరుగులు రాబట్టారు. కానీ నెంబర్ 3 బ్యాటర్ మాత్రం రాణించలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనలో ఇదే లోటుగా కనిపించింది. బహుషా ఈ స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌ను ప్రయత్నించవచ్చు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.తన కొడుకు అరంగేట్రంపై గంభీర్ హామీ ఇచ్చాడని అభిమన్యు ఈశ్వరన్ తండ్రి రంగనాథన్ ఈశ్వరన్ తెలిపాడు. 'నా కుమారుడితో గంభీర్ మాట్లాడాడు. సరైన దారిలో ఉన్నావని, తప్పకుండా ఆడే అవకాశం వస్తుందని భరోసా ఇచ్చాడు. కేవలం ఒకటి, రెండు మ్యాచ్‌లకే బయటకు పంపించే వ్యక్తిని కాదని గంభీర్ మా అబ్బాయికి చెప్పాడు. గంభీర్ చెప్పిన విషయాలను అభిమన్యు నాతో చెప్పాడు. భవిష్యత్తులో టీమిండియాకు మరింత కాలం ఆడేలా కోచింగ్ విభాగం అండగా నిలుస్తుందని ఆ మాటలను బట్టి అర్థమైంది. గత నాలుగేళ్లుగా నా కుమారుడు అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు.'అని రంగనాథన్ తెలిపారు.

# కెప్టెన్ అంటే శుభ్‌మన్‌లా ఉండాలి

## • గిల్‌పై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు

టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం గొప్ప విషయమని కొనియాడాడు. ఇది భారత క్రికెట్‌కు శుభపరిణామమని చెప్పిన లిటిల్ మాస్టర్.. యువ క్రికెటర్లకు మంచి సంకేతాలను ఇస్తుందని పేర్కొన్నాడు. కెప్టెన్ అంటే ఇలా ఉండాలని శుభ్‌మన్ గిల్ చాటి చెప్పాడని మెచ్చుకున్నాడు.అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు లేనప్పుడు భారత ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాటాన్ని బీసీసీఐ తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా 3-1 తేడాతో ఓడిన తర్వాత బీసీసీఐ ఈ నిబంధనను తీసుకొచ్చింది. దాంతోనే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ దాదాపు దశాబ్దం తర్వాత రంజీట్రోఫీ ఆడారు. శుభ్‌మన్ గిల్ కూడా దులీప్ ట్రోఫీలో బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. అతను నార్త్ జోన్ జట్టును నడిపించనున్నాడు.తాజాగా ఈ విషయంపై స్పందించిన గవాస్కర్.. గిల్ నిర్ణయాన్ని ప్రశంసించాడు. 'దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం మంచి నిర్ణయం. బంగ్లాదేశ్ పర్యటన మరుసటి ఏడాదికి వాయిదా పడింది. అలాగే శ్రీలంకతో కూడా ఎలాంటి సిరీస్ లేదు. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ.. దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యమిచ్చింది. దాంతో టీమిండియా టాప్ ఆటగాళ్లంతా దులీప్ ట్రోఫీ ఆడనున్నారు. శుభ్‌మన్ గిల్ నార్త్ జోన్‌కు సారథ్యం వహించనున్నాడు. ఈ టోర్నీకి అందుబాటులో ఉండి, ఇతర ఆటగాళ్లకు శుభ్‌మన్ గిల్ ఆదర్శంగా నిలుస్తున్నాడు. అయితే ఇంగ్లండ్ సిరీస్‌లో పాల్గొన్న టీమిండియా ఫాస్ట్ బౌలర్లు దులీప్ ట్రోఫీకి దూరంగా ఉండటం మంచి నిర్ణయమే.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు.





## కేరళ కుట్టిగా జాన్వీ పరమ్ సుందరి

సిద్ధార్థ్ మల్హోత్రా , జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కిన సినిమా 'పరమ్ సుందరి' తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఇందులో.. సౌత్ ఇండియన్ టాప్ హీరోలు రజనీకాంత్, మోహన్‌లాల్, అల్లు అర్జున్‌లాంటి వారిని ఇమిటేట్ చేసి జాన్వీ అలరించారు. కేరళ అమ్మాయిగా జాన్వీ, ఢిల్లీ అబ్బాయిగా సిద్ధార్థ్ సందడి చేశారు.


# విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్

కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు- తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్-టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు- తెలిసింది.




## సతీలీలావతి చిత్రం పెళ్లిపాట విడుదల

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి'కి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి పెళ్లిపాటను టీమ్ విడుదల చేసింది. 'ఓరి పిల్లా..చిత్తూరు పిల్లా..' అంటూ సాగే ఈ పాటకు వనమాలి లిరిక్స్ అందించగా.. నూతన్ మోహన్, కృష్ణ తేజస్వీ ఆలపించారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.



## రావు బహద్దూర్‌గా సత్యదేవ్

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమీందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చుట్టు- చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.




## అనుపమ హాట్ కామెంట్స్.. టార్గెట్ ఎవరు..?



అందాల భామ అనుపమ పరమేశ్వరన్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా ఎందుకో ఇంకా వెనకపడే ఉంది. బహుశా ఆమె వ్యక్తపరిచే అభిప్రాయాల వల్ల ఆమెకు అవకాశాలు రావట్లేదా అన్న డౌట్ వస్తుంది. ఎందుకంటే లేటెస్ట్ గా పరదా సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూ లో అనుపమ సినిమాకు తాను 7 గంటలకు వస్తే రెండున్నర గంటల తర్వాత అంటే 9:30 గంటలకు షాట్ రెడీ అంటారు. అలా రెండున్నర గంటల టైం ఎందుకు వేస్ట్ అని తను అడిగితే మాత్రం ఈ అమ్మాయికి యాటిట్యూడ్ ఎక్కువ అనేస్తారు. హీరోయిన్ కాకుండా వేరే వాళ్లు చేస్తే.. నేను కూడా సినిమా గురించే ఆలోచిస్తాను కదా.. ఈ రెండున్నర గంటల టైం లో సినిమాకు సంబందించిన థింగ్స్ ఎన్నో చేయొచ్చు. కో యాక్టర్ కోసం అన్ని గంటల టైం ఎందుకు వెయిట్ చేయాలి. ఇదే హీరోయిన్ కాకుండా వేరే వాళ్లు చేస్తే ఇలానే రియాక్ట్ అవుతారా వాళ్ల వెనకాలే కదా మాట్లాడేది. మరి హీరోయిన్స్ తో ఎందుకు వెంటనే ఆన్సర్ ఇస్తారంటూ అంటుంది అనుపమ పరమేశ్వరన్. తాను చేసిన కొన్ని సినిమాల షూటింగ్స్ లో తన అనుభవాలను చెబుతూ ఇలా రెండున్నర గంటలు హీరోయిన్ సెట్ లో వెయిట్ చేయాలంటూ చెప్పుకొచ్చింది. అనుపమ పరమేశ్వరన్ ఇలా అడగడంలో తప్పులేదు కానీ సినిమా అంతే సమిష్టి కృషి. ఒకరిద్దరు కాస్త టైం అడ్జెస్ట్ చేసుకోక తప్పదు. ప్రతిసారి అలా జరిగితే కష్టమే కానీ ఏదో ఒకరోజు అలా రెండు మూడు గంటలు అనుకోకుండా వెయిట్ చేయాల్సి రావడం సినిమా షూటింగ్స్ లో కామనే. అనుపమ చెప్పిన ఈ పాయింట్ బహుశా అందరి హీరోయిన్స్ సపోర్ట్ చేసే ఛాన్స్ ఉంటుంది. కానీ ఎవరు కావాలని హీరోయిన్ ని ఇబ్బంది పెట్టాలని ఉండదు. ఐతే ఎవరైతే అలా చేస్తున్నారో వాళ్ల గురించి కచ్చితంగా హీరోయిన్స్ ఇలా ఇన్ డైరెక్ట్ గా కాకుండా డైరెక్ట్ ఎటాక్ కి సిద్ధమయ్యే రోజు కూడా వస్తుంది. ప్రవీణ్ కండ్రేగుల డైరెక్షన్ లో.. ఇక అనుపమ పరమేశ్వరన్ సినిమాల విషయానికి వస్తే ప్రెజెంట్ పరదాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అనుపమ. ఈ సినిమా మీద అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. ప్రవీణ్ కండ్రేగుల డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో సంగీత, దర్శన రాజేంద్రన్ కూడా ఇంపార్టెంట్ రోల్స్ లో నటించారు. అనుపమ లీడ్ రోల్ లో నటించిన సినిమా అవ్వడం వల్ల ఈ సినిమా బాధ్యత అంతా తన మీద వేసుకుంది అమ్మడు. సినిమాకు ఇప్పటికే ప్రమోషన్స్ మొదలు పెట్టగా ఆగష్టు 22న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది.

## సింగపూర్‌లో రజనీ మేనియా

### కూలీ సినిమా కోసం సెలవు ప్రకటించిన ఓ సంస్థ




తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అతడి సినిమా వస్తుందంటే చాలు వరల్డ్ వైడ్‌గా ఉన్న అతడి అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుంటారు. అయితే ఆయన నటించిన తాజా చిత్రం 'కూలీ' విడుదల సందర్భంగా సింగపూర్‌లోని ఓ కంపెనీ తమ ఉద్యోగులకు పెయిడ్ హాలిడే ప్రకటించడం ప్రస్తుతం వైరల్‌గా మారింది. కూలీ సినిమా ఆగష్టు 14న విడుదలవుతున్న సందర్భంగా.. సింగపూర్‌లోని ఫార్మర్స్ కన్‌స్ట్రక్షన్స్ పీటీఈ లిమిటెడ్ అనే సంస్థ తమ తమిళ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసింది. అంతేగాకుండా.. సినిమా మొదటి రోజు ఫస్ట్ షో టికెట్లతో పాటు-, ఆహారం, పానీయాల ఖర్చుల కోసం 30 సింగపూర్ డాలర్లను కూడా అందిస్తామని ప్రకటించింది. ఉద్యోగుల సంక్షేమం, ఒత్తిడి నిర్వహణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఆ సంస్థ వెల్లడించింది. ఈ ప్రకటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, భారతదేశంలోని రజినీ అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర వంటి దిగ్గజ నటు-లు కీలక పాత్రలు పోషిస్తుండటంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది.

------------